




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక









సంపుటి - 04 సంచిక - 319 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 29 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


## వైసిపి అబద్ధాల ప్రచారంపై
# అప్రమత్తంగా ఉండాలి

### - పార్టీ నేతలకు చంద్రబాబు హెచ్చరికలు

**అమరావతి, అక్షర విజేత,**

వైకాపా వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మనం ప్రజలకు నిజం చెప్పే లోపు జగన్ అబద్దాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం-పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పుపెట్టిన ఘటనలో పోలీసుల తీరుపై సీఎం వద్ద నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితులు వైకాపా నేతలంటూనే రాజకీయ ప్రమేయం లేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడాన్ని నేతలు ప్రస్తావించారు. విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రులు అనిత, డోల బాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పొలిట్ బ్యూరో సభ్యుల వర్ల రామయ్యలు భేటీ అయ్యారు. అనంతపురం జిల్లాలో రాముల వారి రథానికి నిప్పు పెట్టిన ఘటనపై పోలీసులు, అధికారుల తీరుపై సీఎం వద్ద పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితులు వైసీపీ నేతలు అంటూనే రాజకీయ ప్రమేయం లేదనే అభిప్రాయాన్ని పోలీసులు వ్యక్తం చేయటాన్ని చంద్రబాబు వద్ద నేతలు ప్రస్తావించారు. పోలీసులు విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయాన్ని నేతలు వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. వైసీపీ వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు నేతలకు సూచించారు. మనం ప్రజలకు నిజం చెప్పేలోపు జగన్ అబద్దాలను ప్రచారం చేయాలని చూస్తున్నాడని.. ప్రభుత్వం-పార్టీ



సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పి కొట్టాలన్నారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు అభ్యర్థుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## జగన్ మరోమారు
## తిరుమలకు తప్పవక వస్తారు

- చంద్రబాబు మత రాజకీయాలకు మూల్యం తప్పదన్న రోజా



**తిరుపతి అక్షర విజేత,**

ప్రశాంత వాతావరణం లేదు కనుక జగన్ తన తిరుమల పర్యటనను వాయిదా వేసుకున్నారని రోజా వెల్లడించారు. వైఎస్ 5 సార్లు, జగన్ 5 సార్లు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఆమె పేర్కొన్నారు. ఈ రోజు కాకపోతే రేపైనా స్వామివారిని ఒక భక్తుడిలా జగన్ దర్శించుకుంటారన్నారు. కానీ డిక్లరేషన్ పేరుతో మీరు చేస్తున్న రాజకీయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇన్నాళ్లు కుల రాజకీయాలు చేసిన చంద్రబాబు ఇప్పుడు మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. మీకు దేవుడే బుద్ధి చెబుతాడంటూ మాజీ మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు చేశారు. జనాలను మోసం చేసినట్టు స్వామి వారిని మోసం చేయాలనుకోవడం చంద్రబాబు భ్రమే అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి దమ్ము, ధైర్యం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. భయపడలేదు కాబట్టే నిన్న ప్రెస్‌మీట్ పెట్టి నా మతం మానవత్వం అని చెప్పారన్నారు. బైబిల్ చదువుతారని, ఇతర మతాలను గౌరవిస్తానని 2లో

## స్వార్థ రాజకీయాల కోసం
# బాబు యత్నం

### - తిరుమల లడ్డూపై పదేపదే దుష్ప్రచారం
### మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు



**అక్షర విజేత, విజయవాడ**


కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో పాప ప్రక్షాళన పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలియక అపచారం చేస్తే దేవుడు క్షమిస్తాడు.. కానీ, అన్ని తెలిసి సామాన్యుడు కూడా కాదు ఒక పాలకుడు సాక్షాత్తూ దేశంలోనే విరాజిల్లుతున్న తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడుపై తన రాజకీయ దురుద్దేశంతో తన స్వార్థ రాజకీయాల కోసం తన ప్రత్యర్థి జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా అంతమొందించడానికి లడ్డూ ప్రసాదంపై విష ప్రచారం చేశారని అన్నారు.. తిరుపతి దేవస్థానం లేదా ఆ ఏడుకొండలు లేదా పరమ పవిత్రమైన వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం నీ దేశం మొత్తం తహతహలాడుతుంది. అలాంటి సన్నిధిలో దొరికే పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని ఈ రోజు అపవిత్రం జరగకపోయినా.. మలినమైపోయింది అంటూ పలుమార్లు మార్చి మార్చి అపవిత్రం జరిగిందని బొంకుతున్న పాలకులను చూస్తే ఈ రోజు జలిపడే కన్నా భయపడాల్సి వస్తుందన్నారు.. భగవంతుడు పాపుల నోరు శుద్ధి చేసే క్రమంలో చంద్రబాబు నోరు శుద్ధి చేయడం ప్రారంభించాడు.. స్వయంగా ఆలయ సంరక్షణ అధికారులు చెప్పారు.. నెయ్యిని ప్రక్కన పెట్టాం.. టెస్టుల్లో తప్పులు దొరికాయి.. కాబట్టి ప్రక్కన పెట్టాం అని చెప్పారని పేర్నినాని 2లో

## చంద్రబాబు పాపాల
# ఎఫెక్ట్ ప్రజలపై పడరాదు

- అందుకే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశాం
- లడ్డూపై దమ్ముంటే సిబిఐ విచారణ కోరాలి
- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడి

**విశాఖపట్టణం,అక్షర విజేత,**

పార్టీ అధ్యక్షుడు జగన్ పిలుపు మేరకు వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించామని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. స్వార్థ రాజకీయాల కోసం సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ప్రసాదం మీద ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడకూడదని వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించామన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి జగన్‌ను వెళ్లనీయకుండా అడ్డుకున్నారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎంతటికైన దిగజారతాడని విమర్శించారు. చంద్రబాబు



ఆడిన అబద్ధాలను నిజం చేయడానికి పడుతున్న తపన చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. మీ ఆరోపణ నిజమైతే సీబీఐ విచారణ వేయమని కేంద్రానికి లెటర్ రాయాలని పేర్కొన్నారు. మీకు 2

## గనుల దోపిడీ
# గద్దలపై విచారించండి

### - అసలు దొంగలు ఎవరో బయట పడాలి
### - ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,అక్షర విజేత,**



వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి లాంటి తీగలే కాదు, పెద్ద డొంకలు కూడా కదలాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా.. విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకట్ రెడ్డి అయితే.. తెరవెనుక ఉండి, సర్వం తానై, రూ.వేల కోట్లు కాజేసిన

# స్వార్థ రాజకీయాల కోసం బాబు యత్నం

తెలిపారు.. కానీ, పూటకో కారణం చెప్పి యిప్పటికీ ఎక్కడికి వచ్చాడు చంద్రబాబు నెయ్యి వాడారు.. కానీ, ఎక్కడ ఎందులో వాడారో తెలియదని అంటున్నాడన్నారు.. 70 ఏళ్ల వయస్సులో ఈ బతుకు మనకు అవసరమా చంద్రబాబు గారు.. ఎన్నాళ్ళు బతికామన్నది కాదు.. ఎంత ఆదర్శంగా బతికి చూపించమనేది ముఖ్యం అన్నారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే ప్రపంచం అంతా రాజకీయ నాయకుడు అంటే ఇలాగే బతకాలని చూపించిన నాయకుడు ఆయన అన్నారు.. 75 ఏళ్ల వయస్సు, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అయిన వ్యక్తి.. జగన్మోహన్ రెడ్డి దర్శించుకోవడానికి వెళ్తుంటే తిరుపతిలో ప్లెక్సీ లు పెట్టిస్తావా? అని మండిపడ్డారు.. తిరపతిలో పుట్టాను అంటున్నావు.. అసలు ఇక్కడ పుట్టావా..? ఏనాడైనా ప్లెక్సీల సంస్కృతి ఉందా?

### చంద్రబాబు పాపాల

## ఎఫెక్ట్ ప్రజలపై పడరాదు

దమ్ము, ధైర్యం వుంటే కమిటీ వేయమని హైకోర్టులో అఫిడవిట్ వేయాలన్నారు. రాజకీయాల కోసం ఇలాంటి నీచ ఆలోచనలు ఎలా చేస్తున్నారని బొత్స ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌లో 4వేల ఉద్యోగాలు తీసే పరిస్థితి వచ్చిందని.. దీనికి మీరు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నలు గుప్పించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవటానికి అడుగులు వేయడం మానేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 100 రోజుల్లో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ 100 రోజుల్లో 27వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని.. సంపద సృష్టిస్తామని చెప్పి అప్పులు సృష్టిస్తున్నారన్నారు. ప్రజలకు అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలు ఎప్పటి నుండి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే థర్డ్ పార్టీ ఎంక్వైరీ వేయాలన్నారు. సీబీఐ గాని, హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని ఎంక్వైరీ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ నెయ్యి వాడినట్లు దమ్ముంటే నిరూపించాలని బొత్స సత్యనారాయణ సవాల్ చేశారు.

### జగన్ మరోమారు

## తిరుమలకు తప్పవక వస్తారు

జగన్ చెప్పారని మాదీ మంత్రి రోజా తెలిపారు. చంద్రబాబుకు దేవుడు అంటే భయం, భక్తి రెండు లేవని విమర్శించారు. ప్రశాంతమైన వాతావరణంలో జగన్ దేవుడిని దర్శించుకుందామని వస్తే కూటమి నేతలు దాడులు చేస్తామని హెచ్చరించారని ఆరోపించారు. వైసీపీ నేతలందర్నీ హౌస్ అరెస్ట్ చేసి నోటీసులు ఇచ్చారన్నారు.

## గనుల దోపిడీ గద్దలపై విచారించండి

ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారని ఆరోపించారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారని, టెండర్లు, ఒప్పందాలు, నిబంధనలన్నీ బేఖాతరు చేసి.. అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్‌జీటీ నిబంధనలను తుంగలో తొక్కారని షర్మిల విమర్శించారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులు సొంత ఖజానాకు తరలించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు.. పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నామన్నారు. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ జరగాలన్నారు.

### చంద్రబాబు బుద్ధి మారాలని బెంగుళూరు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

### - దగ్గుపల్లి సాయిబాబా కుటుంబ సభ్యులు



**అక్షరవిజేత,పాయకరావుపేట.**
తిరుపతి లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేస్తోన్న చంద్రబాబు బుద్ధి మారాలని కోరుతూ బెంగుళూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ప్రచార, పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి పూజలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ పూజలు నిర్వహించారు. తిరుపతి లడ్డు ప్రసాదంపై చంద్రబాబు చేస్తోన్న తప్పుడు ఆరోపణలు మన్నించమని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శనం చేసుకొని పూజలు చేశామని దగ్గుపల్లి సాయిబాబా, శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి దేవస్థానం చైర్మన్ దగ్గుపల్లి అమరేశ్వరి తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లాగోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలంలో. శనివారం గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు మండలంలో, ఎర్నగూడెం, సంగాయగూడెం, గాంధీనగరం, చిన్నాయగూడెం, యాదవోలు, దుద్దుకూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్ నిర్మాణానికి



భూమి పూజ కార్యక్రమాలు విచ్చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆయన వెంట తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ళపూడి జొరైజి చౌదరి, పెనుమత్స సుబ్బరాజు, ఉప్పులూరి రాంబాబు, కంటిపూడి సుబ్బారావు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాయకరావుపేట డిప్యూటీ తహశీల్దారుగా గారా ఆనందరావు

**అక్షరవిజేత,పాయకరావుపేట**
పాయకరావుపేట మండల డిప్యూటీ తహశీల్దారుగా గారా ఆనందరావు నియమితులయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా దేవరాపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం నుంచి వచ్చిన ఆనందరావు శుక్రవారం పాయకరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకూ పాయకరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేసిన కొర్రా అప్పారావును అధికారులు దేవరాపల్లి మండలానికి బదిలీ చేశారు. డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఆనందరావును ఆర్ఐ టి త్రినాథ్, సీనియర్ అసిస్టెంట్ పి వేణుభాయి, జూనియర్ అసిస్టెంట్ రెడ్డి దుర్గ సూర్య ప్రకాష్ , విఆర్వోలు చెవ్వేటి అప్పారావు, ఎల్ కోటేశ్వరరావు, పి రాజేష్ , అలమండ రాజులమ్మ, కార్యాలయ సిబ్బంది అనూష , కమల తదితరులు డిప్యూటీ తహశీల్దార్ ఆనందరావుకు పూల బొకేలు అందజేసి అభినందించారు.



## శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి అనేది అవాస్తవం...

### - చంద్రబాబు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి....

### - వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలి...







**అక్షరవిజేత,పాలకొల్లు:**
తిరుమల పవిత్రతను, స్వామి వారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, వేంకటేశ్వర స్వామి విశిష్టతను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అపవిత్రం చేసినందుకు గాను ఈ రోజు ఉదయం పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి గుడాల శ్రీహరి గోపా లరావు గోపి ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు చేతుల మీదుగా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ లో రావిచెట్టు ఎదురుగా ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పాలకొల్లు ఇంచార్జ్ వైఎస్ ఆర్సిపి నాయకులు గుడాల గోపి మరియు నర్సాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ శ్రీవారి లడ్డు లో కల్తీ నెయ్యి వాడకం పై వాస్త వాలు ఏమీ లేవు అంతా అవాస్తవం కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నారా చంద్రబాబు నాయుడు మానుకోవాలని వారు తెలియజేశారు వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోప్రతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరుగుతుం దని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ పట్టణ,గ్రామ,నాయకులు , ఆలయ చైర్మన్ లు కార్యకర్తలు బూత్ కమిటీల సభ్యులు మహిళలు వివిధ హోదాల్లో కలిగిన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంపొందించేకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - ప్రధానోపాధ్యాయులు కే హేమలత



**రామసముద్రం. సెప్టెంబర్ 28 అక్షరవిజేత.**
మండల కేంద్రంలోని పరిషత్ ప్రాథమిక తూర్పు పాఠశాల రామసముద్రం నందు శనివారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు కే హేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ సీడ్ బాల్స్ ను తయారు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సి హేమలత మరియు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చిట్టి బాబు పాల్గొన్నారు. బంక మట్టితో పిల్లలు ఉండలు చేసి దాని లోపల వేపా కానుగ చింత మరియు రకరకాల విత్తనాలను మట్టి ఉండలలో ఉంచి గుండ్రంగా విద్యార్థులచే చేయించి ఆ ఉండాలని ఆరబెట్టి పరిసర ప్రాంతాలలో గుట్టలలో చల్లడం ద్వారా వర్షం పడినప్పుడు విత్తనాలు భూమిలోకి వెళ్లి మొలకెత్తుతాయి దీని ద్వారా చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు వాసవి క్లబ్ సభ్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం



**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండలం సచివాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ మీ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేక లేఅవుట్ బసాపురం మరియు హూసహళ్లి లే అవుట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి . మండల టిడిపి సీనియర్ నాయకులు నాగళురాజు తిప్పే స్వామి శ్రీరాములు మరియు అధికారులు ఎంపీడీవో రఘునాథ్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెలుగు డిపార్ట్మెంట్ ఉపాధి హామీ సిబ్బంది. గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అందరికీ ఆదర్శంగా ఆమెన్ ట్రస్ట్ డాక్టర్ తెల్లం గంగాధర్ రావు

## నల్లజర్లలో దోమ తెరలు పంపిణీ!

# దోమ కాటుకు గురికాకుండా దోమల తెరలు వాడాలి

**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామంలో శనివారం ఆమెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమల తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం గంగాధర్ రావు మాట్లాడుతూ.
వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేసే కన్నా.. అసలు రాకుండానే ముందస్తు చర్యలు తీసుకుంటే అచ్చంగా అదే చేసారు స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ వారు. ఎన్నో వ్యాధులకు కారకమైన దోమల కాటు నుంచి రక్షణ కోసం ప్రతీ ఒక్కరూ దోమతెరలు వాడాలని ఒట్టి మాటలు చెప్పకుండా నల్లజర్లలోని లోతట్టు ప్రాంత ప్రజలకు దోమతెరలు పంపిణీ చేసి అందరి మన్ననలు అందుకున్నారు. ఆమెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లజర్లలోని పోలీస్ స్టేషన్ వెనుక వున్న ఉప్పర్ల కాలనీలో దాదాపు 50 కుటుంబాల వారికి దోమ తెరలు పంపిణీ చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ఉద్యోగుల సంఘం నాయకులు. జీవివి ప్రసాద్ మాట్లాడుతూ.
ప్రస్తుత వర్షాకాలంలో దోమల కాటు వల్ల అనేక రకాలైన వ్యాధులు సోకుతున్నాయని, అలా సోకకుండా ప్రజారోగ్యాన్ని కాపాడే దోమతెరలను



పంపిణీ చేసేందుకు స్వచ్ఛంద్ధంగా ముందుకొచ్చిన ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజలిన్ అశోక్ ను డాక్టర్ గంగాధర్ ఈ సందర్భంగా ప్రత్యేకించి అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీ.హెచ్.ఓ పలివెల ప్రసాదరావు, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు జర్నలిస్టులకుమంజూరు చేయాలి

**అక్షర విజేత బనగానపల్లి,**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టు లు వినతిపత్రం ఇచ్చారు శనివారం పట్టణంలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వరరెడ్డి ల ఆధ్వర్యంలో జర్నలిస్టులో ఇంటి స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో 60 శాతం రాయితీ కల్పించాలని, అరులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి సూర్య నరసింహారెడ్డి కార్యదర్శి స్వతంత్ర న్యూస్ షాషావలి, మండల అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి , మండల



అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు సిటీ కేబుల్ రఘురామిరెడ్డి నేను సైతం మధు, జర్నలిస్ట్ సంఘం నాయకులు ఏబీఎన్ రమణ, టీవీ 5 సుబ్బయ్య, 10 టీవీ శ్రీకాంత్, ీవీ ఓబులేసు, హెచ్ఎంటీవీ రమణ తెలుగు ప్రభ సాగర్, దిశ కుమారస్వామి, సుధాకర్, దస్తగిరి, మనోహర్, వెంకట రాముడుతదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న విరాళాల సేకరణ

**అక్షర విజేత,ప్యాపిలి:**

ఉద్యమాలు,పోరాటాలలలో మాత్రమే కాదు సామాజిక స్పృహ లోనూ యుటిఎఫ్ అగ్రగామిగా ఉంటుందని యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు రమేష్ నాయుడు పేర్కొన్నారు.ఇటీవల కాలంలో విజయవాడలో బుడమేరు ప్రవాహం వల్ల సంభవించిన వరదల కారణంగా తీవ్ర ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగిన నేపధ్యంలో సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ సంఘంగా ఆర్థిక సహకారం అందించడానికి యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు.విజయవాడలో సంభవించిన వరద బీభత్సం వలన నష్టపోయిన ప్రజానీకానికి ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఏనుగుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల చేత విరాళాలు సేకరించడం జరిగిందని తెలిపారు. శనివారం రోజున ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా బాయి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.సామాజిక స్పృహతో ఎప్పటికప్పుడు సమాజానికి చేయూత అందిస్తూ ముందుకు వెళ్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అని



ఇప్పుడు కూడా విజయవాడ వరద బాధితులకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో పాటు ప్రజలతో సైతం విరాళాలు సేకరించే కార్యక్రమం ప్రారంభించామని ఇందుకు అందరూ సహకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నెల్లూరుప్ప,రాజేంద్ర,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బైరెడ్డి రాజశేఖరరెడ్డిని, ఎంపీ బైరెడ్డి శబరమ్మని మర్యాదపూర్వకంగా

## కలసిన రాష్ట్రధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**అక్షర విజేత కర్నూల్ ప్రతినిధి,**

ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన సందర్భంగా కర్నూలులో బైరెడ్డి రాజశేఖరరెడ్డిని మరియు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రమాద బాధితుల వైద్య ఖర్చులకు జనసేన పార్టీ ఆర్థిక సహాయం

### 1,01,100 రూపాయలు సేకరణ

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఈగల రవికుమార్,లోవలక్ష్మి దంపతులకు వైద్య ఖర్చుల నిమిత్తం త్యాజంపూడి గ్రామం మరియు త్యాజంపూడి జనసేనపార్టీఆధ్వర్యంలో విరాళాలు సేకరించండం జరిగింది. త్యాజంపూడి గ్రామం తరపున రూ 42000/- మరియు త్యాజంపూడి గ్రామం జనసేన పార్టీ తరుపున రూ 41500/- మరియు దేవరపల్లి జనసేన పార్టీ తరుపున రూ 17600/- మొత్తం గా రూ 1,01,100/- అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో త్యాజంపూడి జనసేన ఎంపీటీసీ కాళ్ళ వెంకట రత్నం,జనసేన గ్రామ అధ్యక్షులు దావాల శ్రీను,దాసరి శేషు, టపా కోట సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను, కుర్రం సతీష్, కొమ్మిరెడ్డి సతీష్, అలివేల్ల కొండయ్య,మరోతి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

# సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ

**అక్షర విజేత, దేవరపల్లి.**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నాగుడెం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వా లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆండ్రూ అనిల్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, డి సువర్ణ రాజు, బిజెపి నాయకులు శెట్టిపల్లి నాగరాజు, యువ పారిశ్రామికవేత్త పెనుమత్స సుబ్బరాజు, జూనియర్ కళాశాల చైర్మన్ గద్దె శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు బొల్లిన భాస్కర్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొవ్వూరులో ఘనంగా గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పట్టణంలో శనివారం గుర్రం జాషువా 129 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాతన అభ్యుదయ కవితలతో జాతీయవాదాన్ని వినిపించి కుల వివక్షతకు, దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా, సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన తెలుగు దళిత కవిత్వానికి 'ఆదికవి'గా పేరుగాంచిన నవయుగ కవిచక్రవర్తి గుఱ్ఱం జాషువా 129వ జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు గుఱ్ఱం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి వారి స్మృతికి నివాళులు అర్పించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.ం



# -విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్ జయంతి

# ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్

అక్షరా విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం బాలికల సయ్యద్ భగత్ సింగ్ 117 వ జయంతిని ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారుముఖ్య అతిథులుగా. మాజీ అనంతపురం జిల్లా విద్యార్థి సంఘం నాయకులు ఆవుల మనోహర్ ఏఐఎస్ఎఫ్. జిల్లా సహాయక కార్యదర్శి కలుగోడు అంజినేయులు ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూ. భగత్ సింగ్ ఈ పేరును వినగానే ప్రతి భారతీయుడు రోమాలు నిక్కబడుచుకుంటాయి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయులలో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు భరతమాత ముద్దుబిడ్డ భారతదేశం స్వాతంత్రం విముక్తికై తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దివి కేగిన నిప్పు కణిక సహిత్ భగత్ సింగ్ ఆ దేశభక్తుడి ధైర్య సాహసాలు తెలుసుకుందాం భావితరాలకు తెలియజేద్దాం పంజాబ్ రాష్ట్రంలోని కత్తర్ కలాన్ ప్రాంతంలో సెప్టెంబర్ 28 1907వ తేదీన కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించాడు భగత్ సింగ్ అప్పటికే అతని కుటుంబ సభ్యులు స్వతంత్ర పోరాటంలో ఉన్నారు ఈ పిల్లాడు పుట్టగానే జైల్లో ఉన్న వారందరినీ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది అది పిల్లోడు పుట్టిన వేళా విశేషంగా భావించి వారు ఆ బిడ్డకు భగత్ అని పేరు పెట్టారు భగత్ చిన్నప్పటినుండి దేశ పరిస్థితులు గమనిస్తూ పెరిగాడు భగత్కు 12వ యోట తండ్రి ఆంగ్లేయుల పాఠశాలలో



కాకుండా ఆర్య సమాజ్ నడిపే ఆంగ్లో వైదిక్ పాఠశాలలో చేర్చాడు కల్స పాఠశాలలకు కూడా పంపలేదు అదే సమయంలో జలియన్వాలాబాగ్ దురాంతం జరిగింది 13 ఏళ్ల భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడు జాలియన్ వాళ్లబాగ్ కు వెళ్లి ప్రతీకారం తీసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ రక్తంతో తడిసిన ఆ మట్టిని తిలకంగా దిద్దుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్ సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఏఐవైఎఫ్ తాలూకా కార్యవర్గ సభ్యుడు నవీన్ ఏఐఎస్ఎఫ్. నాయకులు అభి భాను తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందజేత

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

శనివారం. కే.టీ.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,కళాశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలు మొత్తం 43, 722/- మొత్తాన్ని డి డి రూపంలో కళ్యాణ్ దుర్గం రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ రాణి సుష్మిత. అధికారిక ఉత్తర్వు ద్వారా శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్ రఘురామ మూర్తి వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు ఎన్సిసి సీ.టి.ఓ కిరణ్ జక్కల, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ. ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు ఎన్ సి సి. క్యాడెట్లు డి డి ని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ఐ ఏ యస్



అందించారు ఈ సందర్భంగా కలెక్టర్ మరియు ఆర్.డి.ఓ. ఎన్సిసి క్యాడెట్లు ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లను అభినందించారు.

# తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

**అక్షర విజేత** గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు. గ్రామంలోలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుగ్రామానికి దాత.కోమటి సూర్యారావు అనే అభిమాని స్వంతంగా విగ్రహం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని అందులో తానూ పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారు..ఈ సందర్భంగా మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ పార్టీ ఆవిష్కరించిన 43 సంవత్సరాల నుంచి అధికారం తెలుసు ప్రతిపక్షం తెలుసు అడ్డదిడ్డంగా ప్రవర్తించిన వ్యక్తులను తరిమికొట్టడం తెలుసు అని అన్నారుపోరాటాల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వెను తిరిగి చూడడం పార్టీ ఆవిష్కరణ దగ్గర నుంచి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షులు ఆంద్రు అనిల్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్,. డి సువర్ణ రాజు. తెలుగుదేశం నాయకులు ముళ్ళపూడి దొరాజి చౌదరి, కంటిపూడి సుబ్బారావు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## వైయస్ జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి డిమాండ్

అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పార్టీ కార్యాలయంలో తిరుపతి లడ్డు ప్రసాదం పై కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తిరుపతి లడ్డూ నాణ్యత విషయంలో వైసిపి చేసిన చేసిన అరాచకాలను , అవకతవకలను ప్రశ్నిస్తూ , కుల మత రాజకీయాలు చెయ్యటం ఏ పార్టీకి మంచిది కాదని హిందూ , ముస్లిం, క్రిస్టియన్ అన్ని మతాల సమ్మేళనంతో ఈ ఆంధ్ర రాష్టం ఆవిర్భవించిందని ఏ మతాన్ని చులకన చెయ్యకుండా ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలు ముందుకు సాగి సర్వమతలను గౌరవించు కున్నప్పుడే ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీకైన మనుగడ ఉంటుందని గత ప్రభుత్వ హయంలో లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసింది అనే దానిపై స్పష్టమైన రిపోర్ట్ లు వచ్చిన తరువాతనే తెలుగుదేశం పార్టీ మరియు ఎన్డీఏ నాయకులు స్పందించారని దీనికి జగన్ క్షమాపణ చెప్పి తిరాలని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు తో పాటుగా కొవ్వూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు



కంఠమని రామకృష్ణ , కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని , కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ ఉన్నారు

# అన్నదేవరపేట గ్రామంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

అక్షర విజేత, దేవరపల్లి

కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో పాల్గొని గతలో ప్రభుత్వంలో పూర్తి కానీ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని దానికి తెలుగుదేశం ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారాలు అందించి మీకు నిధులు విడుదల చేస్తుందని అన్నదేవరపేట టీడీపీ యువ నాయకులు కూచిపూడి గణేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపూడి తాసిల్దార్ , పైడిమెట్ట ఎత్తిపోతల స్కీమ్ ప్రెసిడెంట్ ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి , తొండేపు భరత్ , జనసేన అధ్యక్షులు చేవ్వూరి బంగారం , కొడమంచిలీ జాన్ ఏలిపే రాజు , కొండె వెంకట్రావు , బొచ్చు శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# టెట్ పరీక్షపై విద్యార్థులకు అవగాహన

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధ

రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కులో.. శనివారం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టెట్ పరీక్షలో పాటించాల్సిన మెలకువల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ సైకాలజీ బోధకులు ఎస్ఎస్ మోజస్ టెట్ పరీక్షలో పాటించాల్సిన మెలకువలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్ష ఏ విధంగా రాయాలన్న విషయంపై సలహాలు సూచనలు అందజేశారు.



# కర్నూల్ టూ టౌన్ సిఐ

అక్షర విజేత కర్నూలు ప్రతినిధి,

నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సన్మానించిన – ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ టీఎం రమేష్ మాట్లాడుతూ కర్నూల్ సిటీ ధర్మాపేటకు చెందిన దళిత మహిళను ఉన్నత కులానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో లోపర్చుకొని సహజీవనం జరిపి నిన్ను పెళ్లి చేసుకోను అని అమ్మాయిని భయపెట్టి వేధించడంతో ఆ అమ్మాయి సూసైడ్ చేసుకొని చనిపోయింది ఆమె మరణానికి కారకుడైన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఉన్న నిందితులకు 41%ఖ% సిఆర్పిసి నోటీసు ఇచ్చి స్టేషన్ బెయిల్ మంజూరు చేయకుండా అరెస్టు చేసి రిమాండ్ పంపి అట్రాసిటీ చట్టాన్ని పటిష్ట పరచాలని సిఐ నాగరాజుతో చర్చించడం మైనదని స్పందించిన సిఐ దళితులపై దాడులు చేస్తే ఉపేక్షించబోమని చట్టపరంగా నిందితులపై చర్యలు తీసుకుంటామని దళితులకు అండగా ఉంటాం అని హామీ ఇవ్వడం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ఎస్ కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రేబిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

అక్షర విజేత,ప్యాపిలి:

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ పారా మెడికల్ అధికారి, ఆరోగ్య విద్యాభోదకుడు పట్టణం లోని సరస్వతి శిశు మందిరం హై స్కూల్ లో రాఘవేంద్ర గౌడు " వరల్డ్ రేబిస్ దినం " సందర్భంగా రేబిస్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహనా కల్పిస్తూ కుక్క, పిల్లి కాటు వలన లిసవైరస్ ద్వారా మనుషులకు వస్తుందని. కుక్కలు పళ్ళు బయటకు పెట్టి మొరగడం, పిల్లల దగ్గర ఉన్నపుడు, ఆకలి గా ఉన్నపుడు, రోగంతో ఉన్నపుడు వాటి దగ్గర కు వెళ్ళకూడదు, కుక్క కరచిన వెంటనే సబ్బుతో కడిగి వీలైనంత తొందరగా ఆంటీ రేబిస్ టీకాను వెంటనే, 3 7,14,28 వ రోజులలో మొత్తం 5 డోసులు వేయించుకోవాలని. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని,కోతులు కరచిన వేయించుకోవాలని అశ్రద్ద వహించకూడదని వివిధ వ్యాధుల పైన అవగాహనా కల్పించారు. డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ కుష్ఠు, క్షయ వ్యాధి పైన అవగాహన కల్పిస్తూ శరీరం పైన స్పర్శ లేని పొడలు, మచ్చలు వాటిపైన వెంట్రుకలు లేకపోవడం, చెమట పట్టకపోవడం, అలసర్స్, జోములు పట్టినట్లు ఉంటే, అదేవిదంగా రెండు వారాలకు పైన జ్వరం, దగ్గు, గల్ల పడడం, ఆకలి లేకపోవడం,బరువు దగ్గడం, ఉంటే ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ ఎచ్ పిలకు, పిఎచ్ సీలో చూపించు కొని చికిత్స తీసుకోవాలెనని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, వాసు అధ్యాపకులు, విద్యార్థి, విద్యార్థినీలు, పాల్గొన్నారు.



# దసరా మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

## ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు....

## 3 నుంచి మావుళ్ళమ్మ దేవస్థానంలో దసరా మహోత్సవాలు...

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం ఇలవేల్పు అయిన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలు వేడుకలు వచ్చేనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవ బ్రోచర్, పుస్తకాలను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ వేద ఆశీర్వచనాలు చేసి బ్రోచర్, పోస్టర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సావాలు నిర్వహి స్తున్నామని, అమ్మ వారికి 3న శ్రీసువర్ణ రజిత కవచా లంకరణ, 4న బాల త్రిపురసుందరీ దేవి, 5న గాయత్రి దేవి, 6న అన్నపూర్ణ దేవి, 7న మహాలక్ష్మి దేవి, 8న లలితా త్రిపుర సుందరీ దేవి, 9న సరస్వతి దేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్ధినిదేవి, 12న రాజ రాజేశ్వరి దేవి అలంకరణ చేస్తామని, 12న



గ్రామోత్సవం మధ్యాహ్నం 1.05 నిమిషాల కు, 14న అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభి స్తారని తెలిపారు. కార్యక్ర మంలో ఆలయ ప్రధానా ర్చకులు మద్దిరాల మల్లిఖా ర్జున శర్మ, ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనా రాయణ మూర్తి, పొత్తూరి బాపిరాజు, వబిలిశెట్టి రామకృష్ణ, చల్లా రాము, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీతాలు వెంటనే చెల్లించాలి - అధ్యక్షులు డేగ ప్రభాకర్.

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి మంచినీటి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఉద్దేశం మంచిదైనప్పటికీ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన కార్మికులకు వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సత్యసాయి గోదావరి మంచినీటి పథక%శీ% కార్మికులకు గత ఏడు నెలలుగా పేరుకుపోయిన జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని శ్రీ సత్య సాయి మంచినీటి పథకం వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డేగ ప్రభాకర్ డిమాండ్ చేశారు . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శ్రీ సత్య సాయి మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభ కొయ్యలగూడెం మార్కెట్ యార్డులో యూనియన్ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముందుగా స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా చెల్లించాలని గతంలో అధికారుల నిర్లక్ష్యంతో కోల్పోయిన 45 రోజుల జీతాలను చెల్లించాలని, జీవో నెంబర్ 11 ప్రకారం స్కిల్ జీతాలు చెల్లించాలని , ఐడి కార్డులు మరియు పే స్లిప్పులు ఇవ్వాలని ఆదేశించారు . జీతాలను బ్యాంకు ఎకౌంటు ద్వారా చెల్లించాలని ఆయన కోరారు. యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని చేరుకున్నారు. మహాసభ అనంతరం గౌరవ అధ్యక్షులు డేగ ప్రభాకర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా జి. శివ సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శిగా ఆచంట సత్యనారాయణ, కోశాధికారిగా పిల్లి నాగ వీరబాబు, ఉపాధ్యక్షులుగా బొంత వరప్రసాద్, సిహెచ్. పోసి బాబు, ఉప కార్యదర్శులుగా టి. రవీంద్ర, ఎం. శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా జి. రమేష్, డి.వి.చారి, పి.సురేష్, అల్లు రాజు,




వి.రేగులయ్య, బి.సురేష్, దాసరి. రవి, పి. ప్రసాద్, యు.రవికుమార్, సిహెచ్. సత్యనారాయణ ఎన్నిక కాబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, శ్రీకాంత్, బాలాజీ, రమేష్ బాబు, రాజబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గామీణ చిన్న తరహా పరిశ్ర మల పార్క్ ఏర్పాటుకు చర్యలు...

# జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్...

**అక్షరవిజేత,అమలాపురం:**
కొబ్బరి, శ్వాయరు. ఉద్యాన, ఆశ్వా ఉత్పత్తులకు సంబం ధించి గ్రామీణ చిన్న తరహా పరిశ్రమల పార్కును ఏర్పాటు చేసేందుకు సమగ్ర సర్వేను నిర్వహించి అధ్యయనం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారు లను ఆదేశం చారు. శుక్రవారం అమలా పురం కలెక్టరేట్లో పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి. వ్యవసాయం, ఉద్యాన శాఖల అధికారులు రైతు ఉత్పత్తి దారుల సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్ష తన సమావేశం నిర్వహిం చారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో రూరల్ ఇండస్ట్రి యల్ పార్కులు వంటి విజయవం తమైన ప్రాజెక్టు లను అభివృద్ధి చేసారని, ఆ నమూనా దిశగా స్థానికంగా కూడా గ్రామీణ పరిశ్రమల పార్కులు నిర్వహ ణకు శాఖల సమన్వయంతో ప్రతిపాదనలు రూపొందిం చాలని సూచిం చారు. గ్రామీణ పరిశ్రమల పార్కుల విధాన రూపకల్పన, వ్యవసాయం అనుబంధ రంగాలు ఆక్వా, కమ్యూనిటీ సమీకరణ గ్రామీణ జీవనో పాధిలో నైపుణ్యాల కల్పన అంశాలపై అధ్యయనం చేసి విలువైన సూచనలు అందించాలని కోరారు. మన రాష్ట్రం లో అమలు చేయ డానికి అనువైన నమూనాను అభివృ ద్ధి చేయడానికి పైలట్ అధ్యయ నం కోసం అల్లూరి సీతారామ రాజు, మన్యం జిల్లా, డాక్టర్



బి.ఆర్.అం బేద్కర్ కోనసీమ జిల్లా, చిత్తూరు జిల్లాలను ఎంపిక చేసి గ్రామీణ పరిశ్రమల పునరుజ్జీవన బృందం. పైలట్ అధ్యయనాన్ని చేపట్టిందన్నా రు. తొలుత అధ్యయన బృందం ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పిన రూరల్ పారిశ్రామిక పార్కుల నిర్వహణ తీరు గూర్చి పవర్ పాయింట్ ద్వారా వివరిం చారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.కె.సి. ప్రసాద్. డి.ఆర్.డి.ఎ. పిడి డాక్టర్ శివశంకర్ ప్రసాద్, ఎల్.డి.ఎం. కేశవ వర్మ జిల్లా వ్యవసాయా ధికారి బోసు బాబు, పరిశ్రమల శాఖ ఏడి శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవుమహానాడు

## రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్...

### ప్రభుత్వం వెంటనే స్పందించి రఘురాం కృష్ణంరాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...



**అక్షరవిజేత,పాలకొల్లు:**
పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం కాళ్ళ మండలం ఏలూరుపాడు గ్రామంలో ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీలు తీసేసిన విషయం అందరికీ తెలిసిందే అందుకుగాను నిన్నటి రోజును భీమవరంలో భారీగా ధర్నా చేసి ఏలూరుపాడు వెళ్లి అక్కడ గ్రామస్తులు తో మాట్లాడిన తర్వాత ఈరోజు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు ఈరోజు కలెక్టరేట్ ముట్టడి కార్యక్ర మాన్ని భగ్నం చేసేందుకు పాలకొల్లు టౌన్ సిఐ వారి బృందంతో వచ్చి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ మరియు నాయకులను కార్యకర్తలను అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.

# భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చేస్తున్న వ్యాఖ్యలు

## మానుకోవాలి ఎంపీపీ కేవీకే దుర్గారావు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ఎంపీపీ కెవికె .దుర్గారావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా దేవరపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ కె.వి.కె.దుర్గారావు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి వాడారని వారు చేస్తున్న ప్రసారాలు ఆపాలని అన్నారు. ప్రపంచంలోని వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వారు చేస్తున్న ఇటువంటి ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఇప్పటికైనా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇటువంటి అసత్య ప్రచారాలు సరికావని ఎంపీపీ కేవీకే దుర్గారావు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు , వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు. పత్సా, రామ్ గోపాల్.,దుగ్గిన గంగాధర్ , వెలగా శ్రీరామ్ మూర్తి , మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా. దేవరపల్లి మండల ఎంపీటీసీలు, దేవరపల్లి మండల నాయకులు దేవరపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న రు.





# శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని

# దర్శించిన మద్దిపాటి

**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలందయర్నగూడెం గ్రామంలోని శ్రీ అలివేలుమంగ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాకుళపు కాశీ విశ్వనాథం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.(



# ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అండ్ బాస్కెట్బాల్ సెలక్షన్స్





**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట ఏఎంజి హై స్కూల్ నందు 28-09-2024 వతేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాస్కెట్బాల్ మరియు బాక్సింగ్ సెలక్షన్స్ జరిగినాయి. దీనికి పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి యన్ సురేష్ కుమార్ గారితో పాటు అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహ రావు పర్యవేక్షణలో బాస్కెట్బాల్ సెలక్షన్ జరిగాయి. బాస్కెట్బాల్ పోటీలను ఏఎంజీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి ప్రారంభించడం జరిగింది.బాక్సింగ్ పోటీలను చిలకలూరిపేట టౌన్ ఎస్ఐ చెన్నకేశవులు ప్రారంభించడం జరిగింది.పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ చిలకలూరిపేట జోన్ అధ్యక్షులు ఖాసీం బుడే , బాస్కెట్బాల్ సెలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు భాగ్యలక్ష్మి పాల్గొనడం జరిగింది. వీరితోపాటు ఏఎంజి పాఠశాల హెచ్ఎం కె కృపాదానం వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. బాస్కెట్బాల్ అండర్ 14 బాలుర విభాగము1. పి అఖిల్. (గుడ్ షెఫర్డ్ స్కూల్ )2. టి షణ్ముఖ. (ఎస్ పి ఎస్. హ్ స్కూల్)3. టి ఫ్రానీ జాకబ్ జోన్స్. (ఏ ఎం జి హై స్కూల్ ) 4. కే మనోహర్ రెడ్డి. (గుడ్ షెఫర్డ్ స్కూల్ )5. జి వంశీకృష్ణ . (ఏ ఎం జి స్కూల్ )6. ఏ అభినయ్. ఎస్ పి ఎస్ హెచ్ ఎస్ స్కూల్)7. ఎ వి ఎన్ సుశాంత్ . (ఎస్ పి ఎస్ హెచ్ ఎస్ స్కూల్ )8.జాన్ వెస్లీ. ( ఎస్ టి జోసఫ్ స్కూల్)9.బి . పవన్ కుమార్. ( గుడ్ షెఫర్డ్ స్కూల్ )10. వి యోగేశ్వరరావు. ( గుడ్ షెఫర్డ్ స్కూల్ )11. వి పూర్ణ వెంకట సాయి. ( జడ్పీహెచ్ఎస్ స్కూల్ )12. వి లక్షిత్ . (ఐడిపీఎస్ స్కూల్)బాస్కెట్బాల్ అండర్ 17 బాలుర విభాగం1కె . నాగ సాకేత్ ( ఎస్ టి జోసఫ్ స్కూల్ ) 2.జి అభిషేక్ లారెన్స్(ఎ ఎం జి స్కూల్)3. వై బి ఎస్ ఎం అఖిల్. ( జడ్పీహెచ్ఎస్ స్కూల్ )4.టి జాన్ ఫ్రెడి (ఎ ఎం జి స్కూల్) 5. జి ప్రత్యూష్ . నారాయణ స్కూల్6పి రేహాన్ . పెరల్స్ హై స్కూల్ 7.ఎం డి . అబ్దుల్ సమీర్. జి బి హెచ్ ఎస్ స్కూల్ 8ప్రభాకర్. వేద స్కూల్ 9. కే రామారావు. ఎ ఎం జి స్కూల్ 10. బి. విజయ్ .. ఎ ఎం జి స్కూల్ 11. ఏ.మణికంఠ. ఎస్ ఆర్ ఎస్ ఎం డి స్కూల్ 12. ఎస్ కె. యాటుకూర్ ఐడిపియ స్కూల్ బాస్కెట్బాల్ అండర్ 19 బాలుర విభాగం1. కే హరీష్ .శ్రీ చైతన్య స్కూల్2. ఎం డి అమీర్ ఆలీ శ్రీ చైతన్య స్కూల్3. డి అనూస్ బాయ్. నారాయణ స్కూల్4.కే.కళ్యాణబాబునాయక్ ఎ ఎం జి జూనియర్ కాలేజ్ 5. బి.వినయ్ కుమార్ . ఏ ఎం జి జూనియర్ కాలేజ్ 6. బి డాని. ఏం జై స్కూల్ 7. ఎం సుధీర్ బాబు . ఏం జి జూనియర్ కాలేజ్ 8. పి నాగ భార్గవ్ సాయి నిఖిల్. ఎ ఎం జి హై స్కూల్ 9. ఆర్. త్రిలోచన్. ఏ ఎం జి హై స్కూల్ 10. కే. సతీష్ .ఏ ఎం జె హై స్కూల్ 11. పి కృష్ణ చైతన్య రెడ్డి. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ 12. పి వెంకట సత్యనారాయణ. ఆక్స్ఫర్డ్ జూనియర్ కాలేజ్.12.బి సరళ భాయ్. ఏ ఎం జి హై స్కూల్

# మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి

**అక్షర విజేత చిలకలూరిపేట**

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ పిలుపుమేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని మహా కవి గుర్రం జాషువా విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ అధ్యరంలో విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాట్లాడుతూ జాషువా భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్లోని గుంటూరులోని వినుకొండలో తోలు కార్మికుల సంఘంలో వీరయ్య మరియు లింగమ్మ దంపతులకుజన్మించాడు.అతని తండ్రి యాదవ కులానికి చెందినవారు మరియు తల్లి మాదిగ కులానికి చెందినవారు.పేదరికం మరియు అతని తల్లిదండ్రుల కులాంతర వివాహం కారణంగా, కొన్ని కులాలు “అంటరానివి”గా పరిగణించబడే సమాజంలో అతని బాల్యం కష్టంగా ఉంది . జాషువా మరియు అతని సోదరుడు అతని తల్లిదండ్రులు క్రైస్తవులుగా పెరిగారు. ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి, జాషువా తన జీవితంలో తరువాత తెలుగు మరియు సంస్కృత భాషలలో పండితుడిగా ఉభయ భాషా ప్రవీణ డిప్లొమా పొందాడు.ఆంధ్రప్రదేశ్లోని దళిత సంఘాలు జాషువాను మొదటి ఆధునిక తెలుగు దళిత కవిగా పరిగణిస్తాయి మరియు తెలుగు మరియు భారతీయ సాహిత్య చరిత్ర నుండి అతనిని తొలగించడాన్ని చురుకుగా నిరసిస్తాయి. 1995లో, ఆంధ్రప్రదేశ్లోని దళిత సంఘాలు జాషువా జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించాయి.మరియు ఇటీవల ఆయన సాహిత్య రచనల జ్ఞాపకార్థం పునరుజ్జీవింపజేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి.తెలుగు సాహితీ లోకంలో ఆయన దిగ్గజ వ్యక్తి. తన అపారమైన జ్ఞానంతో మరియు కుల ఆధారిత వివక్ష కారణంగా అతను ఎదుర్కొన్న పోరాటం ద్వారా, జాషువా తన కవిత్వాన్ని విశ్వవ్యాప్త విధానంతో రాశాడు. అతని కలకాలం కవిత్వం మరియు సాహిత్యం కోసం అతను “మిలీనియం కవి” అని పిలువబడ్డాడు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు చల్లగుండ్ల సతీష్ మాదిగ నరసరావుపేట తెలుసు బాపిస్ట్ చర్చి మాజీ అధ్యక్షులు పంగు లూరి విజయకుమార్ ప్రముఖ లాయర్ మల్లెల అశోక్ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# జగన్‌కు హిందూ దర్మం పట్ల గౌరవం లేదు

## రాష్టంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్రలు

## డిక్లరేషన్ మీద సంతకం చేసి తిరుమల వెళ్ళడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి?

### .జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వనర్ పెంటేల బాలాజి



**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట: శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లడం వైపీపీ జగన్‌కు ఏ మాత్రం ఇష్టం లేదని, అందుకే ఆయన తిరుమల ప్రయాణం రద్దు చేసుకున్నారని చెప్పారు. తిరుమల వెళ్లకుండా సాకులు వెతుక్కుంటూ, కావాలని కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. హిందూ ధర్మాన్ని గౌరవించలేని వారు, సంప్రదాయాలను పాటించలేని వారు, ఆచార వ్యవహారాలకు విలువ ఇవ్వలేని వారు కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇటువంటి మత విద్వేషాలు రెచ్చకొట్టే యాత్రలకు శ్రీకారం చుడతారని మండిపడ్డారు. జగన్‌కు హిందూ దర్మం పట్ల గౌరవం లేదుఅన్య మతస్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే వారు ఖచ్చితంగా తమకు ఆ దేవ దేవుడు వెంకటేశ్వర స్వామి మీద పూర్తి నమ్మకం ఉంది అంటూ ఒక డిక్లరేషన్ ఫామ్ మీద సంతకం చెయ్యవలసి ఉంటుందన్నారు. . అయితే గత ఐదేళ్లుగా జగన్ ముఖ్యమంత్రిగా ఎన్ని సార్లు తిరుమలకు వెళ్లిన ఈ సంప్రదాయాన్ని కాలరాస్తూ యథేచ్ఛగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారని గుర్తు చేశారు. . ఇప్పుడు కూడా అదే ఆనవాయితీని కొనసాగించాలి అని వైసీపీ నేతలు భావించినా, ఇప్పుడున్న పరిస్థితులలో డిక్లరేషన్ లేకుండా తిరుమల దర్శనం అంటే అది సాధ్యమయ్యే పనికాదని ముందుగానే గ్రహించిన మాజీ ముఖ్య మంత్రి తోకముడిచి తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని వివరించారు. తిరుమల సంప్రదాయాన్ని పాటిస్తూ తిరుమల స్వామి వారి దర్శనం పూర్తి చేసుకోవాలని మాత్రమే ప్రభుత్వ పెద్దలు ప్రకటించారని వెల్లడించారు. అసలు తిరుమల సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ మీద సంతకం చేసి తిరుమల వెళ్ళడానికి జగన్ కు

# జూదం ఆడుతున్న పదిమంది అరెస్ట్ ,



**అక్షర విజేత బనగానపల్లె**

జూదం ఆడుతున్న పదిమందిని పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ. 9,960 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని టౌన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం సాయంత్రం జూదం అడ్డాపై పోలీసులు దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న వారిని చూసి ఖంగుతిన్నారు. అనంతరం వారిని అరెస్టు చేశారు. టౌన్ సీఐ కృష్ణయ్య యాదవ్ కు అందిన సమాచారం మేరకు ఎస్ఐ దుగ్గి రెడ్డి వారి సిబ్బంది కలిసి పట్టణంలోని కొండపేట సమీపంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర జూజమాడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకొని వారి నుండి 9,960 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని టౌన్ సిఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు.

# ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు అభినందనీయం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో లో సుమంత్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను పరిశీలించిన గోపాలపురంఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం డెంటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మెడికల్ క్యాంప్ లో తమ కళ్ళను, హార్ట్ బీట్ ను చెక్ అప్ చేయించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్, వైద్యులు డాక్టర్ కడియం సుమంత్, తెలుగుదేశం నాయకులు ఉప్పులూరు రాంబాబు, యాగంటి వెంకటేశ్వర్రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కోటనందూరు కోపరేటివ్ సొసైటీలో స్వచ్ఛతాహి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.

## కాకినాడ జిల్లా, కోటనందూరు కోపరేటివ్ సొసైటీలో స్వచ్ఛతాహి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.

**అక్షర విజేత** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో కోటనందూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎం వి ఎస్ ఏ సోమయాజులు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈరోజు(శనివారం )పిఎసిఎస్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ప్రత్యేక అధికారి సోమయాజలు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొక్కలు నాటడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సూపర్వైజర్ ఏ కొండబాబు, సీఈవో వై వీరభద్రరావు, పిఎసిఎస్ సిబ్బంది పంపనబోయిన శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.కోటనందూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎం వి ఎస్ ఏ సోమయాజులు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈరోజు(శనివారం



)పిఎసిఎస్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ప్రత్యేక అధికారి సోమయాజలు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సూపర్వైజర్ ఏ కొండబాబు, సీఈవో వై వీరభద్రరావు, పిఎసిఎస్ సిబ్బంది పంపనబోయిన శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చేసిన పాపానికి...ప్రక్షాళన కోసం మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన పూజలు.......

**(అక్షర విజేత కర్నూల్ ప్రతినిధి):**
రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదేశం మేరకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని వివేకానంద విగ్రహం నుంచి పాత బస్టాండ్ మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వరకు పాదయాత్రగా బయలుదేరి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గుడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ దుర్బుద్ధితో తిరుమల లడ్డు విశిష్టతను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని అన్నారు. తిరుమల లడ్డు విషయంలో తప్పు జరిగి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్



రామచంద్రుడు, నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి ,పట్టణ యూత్ అధ్యక్షుడు ఆర్ ఈ రాజ వర్ధన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,సర్పంచులు,ఎంపీటీసీలు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరపల్లి పల్లంట్ల రోడ్లు నిత్యం ట్రాఫిక్ అంతరాయం ప్రయాణికులు అవస్థలు అధికారులు సమస్య పరిష్కరించాలి.





## మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ

**అక్షర విజేత, దేవరపల్లి**
దేవరపల్లి నుండి పల్లంట్ల వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు లో ఎండిఓ ఆఫీస్ దగ్గర రోడ్డు మార్గంలో పుల్లల లోడు ట్రాక్టర్ మరియు లోడు లారీ ఎదురెదురుగా వచ్చి రోడ్డు పక్కన దిగుబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బంది కి గురైనారు వాహన్దారులు మరియు రైతు కూలీలు ట్రాఫిక్ లో నిలిచిపోయినారు.ఆ మార్గంలో ఉన్న మానవత బలుసు సత్యనారాయణ మరియు బృందం జెసిబి తో చెత్తను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసినారు. ఈ సందర్భంగా ప్రయాణికులు దేవరపల్లి గ్రామం పంచాయతీ వారు రోడ్డు మార్గంలో పక్కన దేవరపల్లి గ్రామ చెత్త ట్రాక్టర్లు డంపింగ్ చేస్తున్నారు అందువల్ల వర్షం నీళ్లు ఎటు వెళ్ళాక రోడ్లపై నిల్వ ఉండి మూడు అడుగులు బురద నీటిలో వాహనాలతో తీవ్ర ఇబ్బందికి గురవు అవుతున్నాము అని వాహనం దారులు వాపోతున్నారు, దీనిపై ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే పరిష్కరించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# అండర్ 19 స్కూల్ గేమ్స్ కరాటే సెలక్షన్స్

**అక్షర విజేత చిలకలూరిపే**ట చిలుకూరుపేట గ్రీన్ వ్యాల్ నందు 28. 9. 2%ూ%24 తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19 కరాటే సెలక్షన్స్ జరిగినయి దీనికి పల్నాడు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహారావు అసిస్టెంట్ సెక్రటరీ పద్మాకర్ పర్యవేక్షణలో కరాటే సెలక్షన్ జరిగాయి కరాటే పోటీలకు మోడ్రన్ డైరెక్టర్ చేబ్రోలు మహేష్ గ్రీన్ వ్యాల్యూ డైరెక్టర్ఉదయ్ కుమార్ ప్రారంభించడం జరిగింది కరాటే పోటీలను చిలకలూరిపేట మోడ్రన్ స్టెల్లార్ ప్రిన్సిపాల్ ఫణి కుమార్ ప్రారంభించడం జరిగింది వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఖాదర మస్తాను వీటితోపాటు వ్యాయామఉపాధ్యాయులు బాజీ మనోహర్ శ్యామ్ ఫణి కుమార్ విజయ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి

## భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం...

**అక్షర విజేత కర్నూల్ ప్రతినిధి )**
స్వాతంత్ర సమరయోధుడు,బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెలలో రైలు పరిగెత్తించి స్వతంత్ర ఉద్యమంలో చిన్న వయసులోనే ప్రాణాలు విడిచిన "సర్దార్ భగత్ సింగ్ "117వ జయంతి సందర్భంగా ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవన్ నందు భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ నాయకులు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోటా రాముడు ... ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్. జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్. సిపిఐ పార్టీ డోన్ మండల సాయి కార్యదర్శి హుస్సేన్ పీరా.. మండల కార్యదర్శి అబ్బాస్.. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి. మండల అధ్యక్షుడు విజయ్. చేతివృత్తుల దారుల సంఘం మండల కార్యదర్శి రామ్మోహన్. నాయకులు రామ్మోహన్. నాయకులు మనోజ్ మాట్లాడుతూ బ్రిటిష్ బానిస చెరసాలలో మగ్గుతున్న భారతదేశ విముక్తి కోసం 13 ఏళ్ల వయసులోనే జలియన్వాలాబాగ్ లో సామ్రాజ్యవాద బ్రిటిష్ సర్లు జరిపిన మారణకాండలో భారతీయుల నెత్తుటితో తడిసిన మట్టిని తీసుకొని పిడికిళ్ళు బిగించి భారతదేశ నుంచి బ్రిటీష్ సామ్రాజవాదులను తరిమికొడతానని శపథం చేసిన భగత్ సింగ్ నరనరాన ఊరకలేస్తున్న ఉడుకు నెత్తుటితో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో బెదురు పుట్టించి భారతదేశ స్వతంత్ర పోరాటాన్ని బ్రిటిష్ వారు అణిచివేయడం కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతూ ఉంటే ఆ బిల్లును అడ్డుకోవడం కోసం పార్లమెంట్లో ఎవరికి హాని జరగకుండా భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవులు పొగ బాంబులు విసిరి ఆ బిల్లును అడ్డుకున్నాడని,23 ఏళ్ల వయసులోనే భగత్ సింగ్, రాజగురు, సుగుదేవులు ఉరితాడును ముద్దాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటానికి ఊపిరి పోశారని వారి పోరాట స్ఫూర్తిని తీసుకొని నేటి యువతరం అవినీతి పాలన, దోపిడి పాలన అరికట్టాలని భారతదేశ స్వతంత్ర పోరాట సమరయోధుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు.



# తిరుమల పవిత్రతను కాపాడాలి

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**అక్షర విజేత, దేవరపల్లి** తిరుమల పవిత్రతను, ప్రతిష్టను కాపాడాలని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని ప్రార్థించారు. పూజల అనంతరం ఆలయం బయట పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కూటమి ప్రభుత్వ విధానాలను నిరసించారు. వెంకటేశ్వర స్వామి వారిని రాజకీయాల్లోకి లాగుతూ కూటమి ప్రభుత్వం పాపానికి వడిగడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న పిలుపు మేరకు దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మంచి అధికారం పొందినప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రతీకారాలు, కక్ష సాధింపు దోరణితో మంచి ప్రభుత్వ మని తమకు తాముగా చెప్పుకుంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. అవినీతి అక్రమాలు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని ముంచేస్తున్నారని, ఇది ఎంత మాత్రం మంచి ప్రభుత్వం కాదన్నారు. వెంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగి ఏదో అపచారం జరిగిందని, వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాల్లోకి వాడుతున్నారని, ఇటువంటి కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. తిరుమల పవిత్ర తాను కాపాడాలని, వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురి కావద్దని ప్రభుత్వానికి చెప్తున్నామని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు.





## జనసేనప్రొటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమల రావు (బాబీ) పుట్టినరోజు వేడుకలు...

## సేవా కార్యక్రమాలతో సాగిన మల్లినీడి బాబీ పుట్టినరోజు వేడుకలు....

# నిరంతర సేవాతత్పరుడు మల్లినీడి ....

**అక్షరవిజేత,భీమవరం :**
నిరంతర సేవాతత్పరుడు నిస్సాహయులకు ఆప్తుడు మల్లినీడి తిరుమలరావు (బాబీ) అని పలువురు వక్తలు అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రొటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమల రావు (బాబీ) పుట్టినరోజు వేడుకలను శనివారం భీమవరం పట్టణంలో వారి అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పంచారామ క్షేత్రమైన భీమవరం శ్రీఉమా సోమేశ్వర స్వామి, శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం, వేంకటేశ్వర స్వామి దేవస్థానం, వెంకట సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వసుపత్రిలోని రోగులకు, గర్భిణీలకు బ్రెడ్స్, పండ్లు, పాలు పంపిణీ చేశారు. 12వ వార్డులోని ఇందిరమ్మ కాలనీలో 100 మంది పేద వారికి భోజనాలు అందించారు. గనుపూడిలోని వృద్ధ దంపతులు డొకల నగన్న, అప్పయమ్మ లకు 26 కేజీల బియ్యం బస్తా, నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, రామకృష్ణ చౌదరి, చల్లా రాము, ఎంపీటీసీ ఆరేటి వాసు, తాతపూడి రాంబాబు, గుద్దటీ త్రిమూర్తులు, పోకల కిషోర్,అప్పల రాజు,కొప్పినిడి బాబీ, యడ్లపల్లి రాంబాబు, బొంతు శ్రీనివాస్, మాదసు



బాబీ, కొడవర్తి శివ ప్రసాద్, గుడివాడ నారాయణ, అరేటీ లక్ష్మణ్, యాస అనిల్,రాట్నాల శ్రీనివాస రావు కె వి ఎల్ నరసింహ రావు, సుంకర చందు,జుత్తిగ కృష్ణ, కల్పన, నాగిడి శ్యామ్, బర్రె దశరథ, మల్లిక, ఆవుపాటి,సతీష్, బోగిరెడ్డి చిన్నా, వాడపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్సీపి నూతన జిల్లా అధ్యక్షుడుగా వేణు బాధ్యతలు స్వీకరణ మహోత్సవం

## జక్కంపూడి రాజా, వేణుకు శుభాకాంక్షలు తెలిపిన గూడూరి

**అక్షర విజేత, దేవరపల్లి**
కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఎల్లవేళలా అందుబాటులో తాను, జక్కంపూడి రాజా, పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి వేణు, మాజీ శాసనసభ్యులు అంతా అండగా ఉంటామని, ఆరోగ్యపరంగా తాను అండగా ఉంటానని, సామాజికపరంగా వీరంతా అన్ని వేళాయెలలా అండగా ఉంటారని, ఎన్నికల్లో కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజమండ్రి ఆనంద్ రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్ లో జరిగిన చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన జక్కంపూడి రాజా, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కు పదవీ బాధ్యతల నేపథ్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఈ పదవులు ఇచ్చిన పార్టీ అధినేత జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని అభినందించారు. ఎన్నికలు ముందే



రావచ్చు అని, జక్కంపూడి రాజా వేణు నాయకత్వంలో కార్యకర్తలంతా పార్టీ పూర్వ వైభవానికి కృషిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్ఆర్సిపి కైవసం చేసుకోవాలన్నారు. నిత్యం పేషంట్లతో ఎంతో బిజీగా ఉండే డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎటువంటి నిరుత్సాహానికి తావు లేకుండా అందరికంటే ముందుగా పార్టీ కార్యక్రమంలో సురుగ్గా పాల్గొనడం వైఎస్ఆర్సిపి రాష్ట్ర విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా అభినందించారు

# ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లు.చర్యలు చేపట్టాలి...

## బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు.ఎక్స్ఛేంజ్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐకు వినతి పత్రం అందించారు. రాయదుర్గంలో చాలా కల్లు దుకాణాలు ఉన్నాయని అందులో చాలావరకు కల్తీకల్లు అమ్ముతున్నారన్నారు. చాలామంది యువత కల్తీ కల్లు తాగి చిత్రవిన్యాసాలతో రోడ్డు బారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. కల్తీకల్లు తాగే వ్యక్తి వల్ల కుటుంబం రోడ్డుపై పడే అవకాశం ఉందన్నారు. కల్తీకల్లుతో ఎందరో అనారోగ్యంతో ఆసుపత్రి బారిన పడ్డారన్నారు. కల్తీ కల్లు తాగి ఎందరో అనారోగ్య తో ప్రాణాలు విడిచారన్నారు. కల్తీకల్లు అమ్మే దుకాణం ఇళ్ల మధ్యలో ఉండడంతో కల్తీ కల్లు తాగిన వ్యక్తి మత్తులో గొడవలు, మత్తులో అక్కడే పడిపోవడం, వంటి



అవరోధాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వెంటనే కల్తీకల్లు పై చర్యలు తీసుకోవాలని ఎక్స్ఛేంజ్ ఎస్ఐకు తెలిపారు. లేనిపక్షంలో ఎక్స్ఛేంజి సూపర్ కలిసి కల్తీ ల్లు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తిరుమల లడ్డు వివాదంపై సంచలన రియాక్షన్.......

## వైఎస్ఆర్సీపీ మాజీ మంత్రి రాజా.

**అక్షర విజేత కోటనందూరు.**
తిరుమల లడ్డు అపవిత్రం అయిందని పేర్కొనడం పై మాజీ మంత్రి దాడిశెట్టి రాజా సీఎం చంద్రబాబు నాయుడు పై నిప్పులు చెరిగారు. ఈరోజు(శనివారం )కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం లో పి.కొట్టాం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీనియర్ నాయకుడు యనమల కృష్ణుడితో కలిసి మాజీ మంత్రి రాజా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నికృష్ట రాజకీయాలకు దేవదేవుడి ప్రసాదం అడ్డు పెట్టుకోవడం మహాపాపమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేసినట్లు తెలియజేశారు. మూడు నెలల పాలన లోని డొల్లతనాన్ని పక్కదారి పట్టించేందుకే కుటిల బుద్ధితో తిరుమల ప్రసాదం పై చంద్రబాబు అభాండాలు వేయడం సరి కాదని అన్నారు. ఈ రాష్ట్రంలో దేవదేవుడీని దర్శించుకోవడానికి పర్మిషన్ కావాలా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల దర్శనానికి వెళ్తానంటే నోటీసులు ఇచ్చారని, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పక్క రాష్ట్రాల నుండి జనాలను తీసుకువచ్చి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం జరిగిందని, కాబట్టి జగన్ తిరుమల పర్యటన వాయిదా వేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్,వైస్ ఎంపీపీ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చింతకాయల చిన్నబాబు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణాజి, లోవ దేవస్థానం మాజీ చైర్మన్ బొంగు ఉమా రావు, మాజీ కోపరేటివ్ చైర్మన్లు గొర్లి రామచంద్రరావు, నల్లమిల్లి గోవింద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువ నాయకులు బండి నాని పైసా బాబు, దొడ్డి బాబ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు రూ 71 వేలు అందించిన భీమవరం

## కిరాణా మర్చంట్ అసోసియేషన్...

### వరద బాధితులను ఆదుకుందాం .. ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :**
విజయవాడ వరద బాధితు లను మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని, ఇప్పటికే ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో భీమవరం కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రూ 71 వేల ను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. దాతలను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. కార్యక్రమంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ద



## భీమవరంలో మన ఇల్లు మన గౌరవం...

**అక్షరవిజేత,భీమవరం** గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపడితే వారికి బిల్లులు సకాలంలో ప్రభుత్వం నుంచి వస్తాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం పైపుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పాల్గొ న్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన, సకాలంలో బిల్లుల చెల్లింపు, ఇసుక, సిమెంటు, ఇనుము సరఫరా చేసి, లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన వారికి డీఆర్డీఏ ద్వారా రుణాలు సైతం మంజూరు చేయిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లా డుతూ ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పేదల ఇళు ్ళ నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేస్తుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారుద.



## వరద బాధితులకు రూ లక్ష సహాయం....

**అక్షరవిజేత,భీమవరం:**
కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకోవడం దాతలు ముం దుకు రావడం అభినందనీ యమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసం వద్ద విజయవాడ వరద బాధితుల సహాయార్థం భీమవరం గంధం స్టీల్స్ అధినేత గంధం నాగబాబు రూ లక్ష ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. మీరు చేస్తున్న సహాయం అందరికీ ఆదర్శమని దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో పొత్తూరి బాపిరాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థలు ముందుకు రావడం అభినందనీయం...

### వరద బాధితులకు రూ లక్ష అందించిన ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్...

**అక్షరవిజేత,భీమవరం :**
విజయవాడ వరద బాధితు లను ఆదుకునేందుకు మానవ త్వంతో విద్యా సంస్థలు ముందుకు రావడం అభినం దనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో విజయవాడ బాధితుల సహాయార్థం భీమవరం ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ రూ లక్ష సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. దాతలందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని దాతలను అభినందించారు. కార్యక్ర మంలో పొత్తూరి బాపిరాజు, గ్రంధి సురేష్, మన్నె శ్రీనివాస్, స్కూల్ యాజ మాన్యం, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

